క్లుప్తంగా

మైసమ్మకు మొక్కులు



మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

ఉట్నూర్‌రూరల్: మండలంలోని గంగన్నపేట గ్రామ రైతులు గంగన్నపేట చెరువు కట్టపైన ఉన్న మైసమ్మకు ఆదివారం మొక్కులు చెల్లించారు. చెరువు కట్టపైన ఉన్న మైసమ్మకు పూజలు చేశారు. పాడి పంటలు, పశు సంపద, కుటుంబసభ్యులు ఆరోగ్యం ఉండాలని కోరుకున్నారు. ప్రతీ ఏటా మొక్కులు చెల్లించడం తమ పూర్వీకుల నుంచి ఆచారంగా వస్తుందన్నారు. కార్యక్రమంలో రైతులు సాడిగే రాజేశ్వర్, లక్ష్మపతి, సోమేశ్వర్, రాజేశ్వర్, భూమన్న, గంగులు, విక్రం, గవాస్కర్, శివ ప్రసాద్, భీమన్న పాల్గొన్నారు.

ముగిసిన భజన కార్యక్రమాలు



భజన కళాకారులను సన్మానిస్తున్న సభ్యులు

బోథ్: సొనాల మండల కేంద్రంలోని రామాలయంలో శ్రావణ మాసం సందర్భంగా నిర్వహించిన నిత్య భజన కార్యక్రమాలు శనివారం ముగిశాయి. భక్తి, ఆధ్యాత్మిక గీతాలు, హరినామ సంకీర్తనలు, శ్రీరామ కీర్తనలు ఆలపించారు. ప్రతీరోజు రాత్రి 9 గంటల నుంచి 12 గంటల వరకు మూడు గంటల పాటు రామాలయంలో భజన గీతాలను ఆలపించి తమ భక్తిని చాటారు. కార్యక్రమంలో సీతారామ భజన మండలి బృందం, భక్తులు, సభ్యులు పాల్గొన్నారు.

నేడు బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా

ఇచ్చోడ: మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేయనున్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు రమేశ్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రేషన్ కార్డుల పంపిణీ వైఫల్యంపై, ఆధార్ కార్యాలయం తొలగించడంపై. మహిళలకు నెలకు రూ. 2500, ఇందిరమ్మ ఇళ్ల అమలులో విఫలమైనందున ధర్నా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేశ్, పతంగే బ్రహ్మానంద వస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలు, నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

భక్తులకు వస్త్రాల పంపిణీ

తలమడుగు: మండలంలోని కజ్జర్ల గ్రామంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని గత నెల రోజులుగా నిర్వహించిన శబరిమాత అఖండ జ్యోతి కార్యక్రమంలో సేవలందించిన భక్తులకు గ్రామానికి చెందిన రైతు కుటుంబసభ్యులు వెల్మ స్వామిరెడ్డి వెంకటమ్మ దంపతులు వస్త్రాలు పంపిణీ చేశారు. దూరప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు సేవలందించిన వారిని గుర్తించి వస్త్రాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మాజీ మున్సిపల్ కమిషనర్ చింతలపల్లి దేవారెడ్డి, వీడీసీ అధ్యక్షుడు జై భారత్ రెడ్డి, కమలాకర్, శారద, స్వామి, నారాయణ రెడ్డి, గణేష్, గంగన్న, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌కు సన్మానం

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని చాందా (టి) గ్రామానికి చెందిన చిందం దేవిదాస్ పోలీస్ కానిస్టేబుల్ పలు అవార్డులు, రివార్డులు పొందిన సందర్భంగా మున్నూరు కాపు సేవా సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు తోట శివన్న, నాయకులు మధు, ఆశ్వర్, అడేల్లు, రవికాంత్, పోశెట్టి, అవినాష్, సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



పరామర్శిస్తున్న జోగు రామన్న

నేరడిగొండ: మండలంలోని కుమారి గ్రామానికి చెందిన పోతగంటి సురేందర్ సోదరుడు లక్ష్మన్న ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర లెక్చరర్ల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ ఆదివారం వారి నివాసానికి చేరుకున్నారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

భీంపూర్: మండలంలోని వడూర్ గ్రామంలోని పలు కుటుంబాలను మాజీ మంత్రి జోగు రామన్న ఆదివారం పరామర్శించారు. గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ తోడేటి భోజన్న తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన మంగదుడ్ల వెంకటేశ్‌కు ఇటీవల కాలుకి శస్త్ర చికిత్స జరగడంతో వారిని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు గడ్డం లస్మన్న, గోవర్ధన్ యాదవ్, రాజు, వేణుగోపాల్ యాదవ్, దేవన్న యాదవ్, సతీష్ ఉన్నారు.

ఆయిల్‌పాం సాగుపై ఆసక్తి

- నార్నూర్‌లో పెరిగిన సాగు
- పెట్టుబడి తక్కువ.. ఆదాయం ఎక్కువ



తాడిహత్నూర్‌లో సాగు చేస్తున్న ఆయిల్‌పాం

నార్నూర్: నార్నూర్ మండలంలో ఆయిల్‌పాం సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలతో అన్నదాతలు ఆయిల్‌పాం సాగు వైపు మొగ్గు చూపుతున్నారు. గత కొన్ని ఏళ్లుగా పత్తి, సోయా పంట సాగుతో అధిక నష్టాలు చవి చూసిన రైతులు క్రమంగా ఆయిల్‌పాం సాగు వైపు అడుగులు వేస్తున్నారు.

పత్తి, సోయాతో నష్టాలు..

పత్తి, సోయా పంట సాగు చేస్తున్న రైతులు గత కొన్ని ఏళ్లుగా అధిక నష్టాలను చవిచూస్తున్నారు. 2020 నుంచి 2023 వరకు పత్తి, సోయా పంట దిగుబడి రాక వచ్చిన దిగుబడికి గిట్టుబాటు ధర పలకపోవడంతో పంటను తక్కువ ధరకు అమ్మడం జరుగుతుంది. 2024– 25 సంవత్సరంలోనూ పత్తికి ఆశించిన ధర లేకపోవడంతో రైతులు ఆందోళన చెందారు. కనీసం పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు కొండలా పెరుకుపోతున్నాయని వాపోతున్నారు. ఇక కౌలు రైతుల పరిస్థితి మరీ దారుణం. ఇటువంటి పరిస్థితుల్లో రైతులు ప్రత్యామ్నాయ పంటలు, వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపుతున్నారు.

సాగు వివరాలు..

నార్నూర్, గాదిగూడ మండలంలో ఆయిల్‌పాం సాగు విస్తారంగా చేపట్టారు. నార్నూర్ మండలంలో దాదాపు 150 ఎకరాలు సాగు చేస్తుండగా తాడిహత్నూర్ గ్రామంలో 60 ఎకరాలు, గంగాపూర్‌లో 7.5 ఎకరాలు, నాగల్‌కొండలో 12.5 ఎకరాలు, భీంపూర్‌లో 10 ఎకరాలు, కొత్తపల్లి–హెచ్, మాన్కాపూర్ గ్రామాల్లో సాగు చేస్తున్నారు. రైతులకు ప్రభుత్వం 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను అందిస్తుంది. ఒకొక్క మొక్క ఖరీదు రూ. 200 ఉండగా ప్రభుత్వం సబ్సిడీపై రూ. 20కే అందిస్తోంది. మొక్కల నిర్వహణ ఖర్చుల కింద ఏడాదికి ఎకరానికి రూ. 4,200 రైతు ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఆయిల్‌పాం ప్లాంటేషన్ కోసం ఎస్సీ, ఎస్టీ రైతులకు వంద శాతం, బీసీ, చిన్న, సన్నకారు రైతులకు 90 శాతం, ఇతర రైతులకు 80 శాతం రాయితీపై డ్రిప్ అందిస్తున్నారు. ప్లాంటేషన్ కోసం రూ, 11,600లు, నిర్వహణ ఖర్చు కింద ప్రతీ ఏడాదికి రూ. 4,200, డ్రిప్ ఇరిగేషన్‌కు రూ. 22,518 వేలు ఇలా ఎకరానికి రూ. 50,918 వేలు ప్రభుత్వం సబ్సిడీ రూపంలో ప్రభుత్వం అందజేస్తుంది. డై మండ్ పద్ధతిలో ఎకరానికి 57 మొక్కలు, చతురస్రం ఆకారంలో 50 మొక్కలు నాటుతున్నారు. ఈ పద్ధతుల్లో సాగు చేస్తే తక్కువ పెట్టుబడి కల్టివేషన్ చేసేందుకు అనుకూలంగా ఉంటుంది. ఎకరంలో నాటిన పామాయిల్ మొక్కల నుంచి 10 నుంచి 12 టన్నుల దిగుబడి వస్తుంది. దాదాపు రెండు లక్షల ఆదాయం వచ్చే అవకాశం ఉంది. అంతర పంటలు గా పెసరు, మినుములు, కంది, పప్పు ధాన్యాలు, శెనగ, వేరుశనగ, నువ్వులు, పొద్దు తిరుగుడు, పత్తి, జనుము, కూరగాయలు సాగు చేసుకోవచ్చు. రైతులు అంతర పంట సాగు చేసి మంచి లాభాలను అర్జిస్తున్నారు.

రైతులు ఆసక్తి చూపుతున్నారు



ఆయిల్‌పాం సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఇప్పటి వరకు దాదాపు 150పైగా ఎకరాల్లో ఆయిల్ పాం సాగు చేస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలతో అన్నదాతలు ఆయిల్‌పాం సాగు చేస్తున్నారు.

– సిద్దార్థ్ రాథోడ్, క్లస్టర్ ఇన్‌చార్జి నార్నూర్

విత్తన గణపతులనే పూజిద్దాం



గణపతులు పంపిణీ చేస్తున్న నాయకులు



విత్తన గణపతులతో ఎమ్మెల్యే అనిల్ జాదవ్

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ: గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా వినాయక చవితి సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు ఆదివారం విత్తన గణపతిని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విత్తన గణపతులను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం అని అన్నారు. విత్తన గణపతులకు పూజలు చేసిన అనంతరం ఇంటి ఆవరణలో నిమజ్జనం చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గాడ్గే దీపక్, ధీరజ్, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

నేరడిగొండ: మండలంలోని చిన్న బుగ్గారం గ్రామానికి చెందిన రాథోడ్ రాజు ఇటీవల హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకున్నారు. ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

విత్తన గణపతులు పంపిణీ

ఇచ్చోడ: మండలంలోని ముఖరా(కె)లో ఆది వారం మాజీ సర్పంచ్ గాడ్గే మీనాక్షి ఆధ్వర్యంలో గ్రామస్తులకు విత్తన గణపతులు పంపిణీ చే శారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా విత్తన గణపతులు పంపిణీ చేసినట్లు తెలిపారు. విత్తన గణపతులను ప్రతిష్టాపించి నిమజ్జనాన్ని ఇంటి ఆవరణలో చేయాలని కోరారు. దీంతో గణపతి నుంచి మొక్క మొలుస్తుందన్నారు. ప్రతిఒక్కరూ విత్తన గణపతుల ప్రతి ష్ఠించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గాడ్గే సూభాష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ధర్మ పరిరక్షణకు ఐక్యంగా ఉండాలి



సమితి సభ్యులను సన్మానిస్తున్న మౌనిష్‌రెడ్డి

ఆదిలాబాద్: సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతీ హిందువు ఐక్యంగా ఉండాలని సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి అన్నారు. శ్రీరామచంద్ర గోపాలకృష్ణ మఠంలో ఆదివారం సనాతన హిందూ ఉత్సవ సమితి సభ్యులను సన్మానించారు. ఆయన మాట్లాడుతూ దశాబ్దాల క్రితమే శ్రీ బాల గంగాధర్ తిలక్ హిందూ ఐక్యతకు ఎంతగానో కృషి చేశారన్నారు. వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలన్నారు. సనాతన హిందూ ఉత్సవ సమితి గౌరవాధ్యక్షుడు బండారి వామన్, అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి, గేడం మాధవ్, పడకంటి సూర్యకాంత్, కందుల రవీందర్ పాల్గొన్నారు.

మూఢ నమ్మకాల నిర్మూలనపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న జనవిజ్ఞాన వేదిక నాయకులు

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని దస్నాపూర్ కాలనీలో జనవిజ్ఞాన వేదిక కమిటీ సభ్యులు మూఢ నమ్మకాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. అమావాస్య రోజు దస్నాపూర్ కాలనీలో దిష్టి బొమ్మలు, పసుపు, కుంకుమ, నిమ్మకాయలు ఉంచిన విష యం తెలిసిందే. దీంతో జనవిజ్ఞాన వేదిక నాయకులు ఆదివారం కాలనీకి వెళ్లి క్షుద్ర పూజల గురించి వివరించారు. అలాంటి వాటితో ఎలాంటి ప్రమా దం జరగదని, భయపడాల్సి అవసరం లేదన్నారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు పెంటపర్తి ఊశన్న, ఉమాకాంత్, నూతుల రవీందర్, సత్యనారాయణ, సంతోష్, నాగరాజు, తదతరులు పాల్గొన్నారు.

రహదారిని బాగు చేయండి



కోతకు గురైన రోడ్డు ఇదే..

భీంపూర్: మండలంలోని పాత గోవిందపూర్ నుంచి జెండాపూర్ గ్రామానికి వెళ్లే రోడ్డు మా ర్గం కోతకు గురైంది. దీంతో గ్రామం నుంచి ఇతర గ్రామాలకు రాకపోకలకు ఇబ్బందిగా మారిందని స్థానికులు తెలిపారు. బైక్‌లు తప్పా ఇతర వాహనాలు రావడానికి కష్టంగా మారిందని గ్రామస్తులు వాపోయారు. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు మార్గాన్ని బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

మొరం వేయించండి



వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

ఇచ్చోడ: మండల కేంద్రంలోని సూభాష్‌నగర్ కాలనీలోని రోడ్లపై ఎర్ర మొరం వేయించాలని ఎంపీడీవో సత్యనంద్‌కు కాలనీవాసులు వినతిపత్రం అందచేశారు. ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో కాలనీలో ప్రతిష్ఠించే గణేష్ విగ్రహం తీసుకెళ్లేందుకు సరైన రోడ్డు లేదన్నారు. మొరం వేయించి ఎల్‌ఈడీ లైట్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నారీ భీముడు, పుల్లైటీ భీముడు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

జైనథ్ మండలంలోని కూర గ్రామంలో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. ఇండ్ల పైనుంచి 11 కేవీ విద్యుత్ తీగలు వెళ్తున్నాయని వాపోతున్నారు. విద్యుత్ అధికారులకు పలుమార్లు చెప్పినా.. పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

– జైనథ్



పంట నష్టాన్ని ప్రభుత్వమే భరించాలి

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



పత్తిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

బేల: భారీ వర్షాలు, వరదలతో జరిగిన పంట నష్టాన్ని ప్రభుత్వమే భరించాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదివారం మండలంలోని సాంగిడి, బెదోడ, కాంఘర్‌పూర్, మణియార్‌పూర్ గ్రామాల్లో పర్యటించారు. పెన్‌గంగ బ్యాక్ వాటర్‌తో దెబ్బతిన్న పత్తి, సోయా, కంది పంటలను పరిశీలించారు. బాధిత రైతులతో మాట్లాడి, పంట నష్టంపై ఆరా తీశారు. నష్టపోయిన రైతులు అధైర్య పడవద్దన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావులతో త్వరలోనే స్వయంగా కలిసి పంట నష్టం వివరాలు తెలియజేస్తామన్నారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు ఇంద్రశేఖర్, దత్తా నిక్కమ్, రామెల్లి మోరేశ్వర్, ఠాక్రే మురళీధర్, ఠాక్రే సందీప్, కోడే ప్రదీప్, పోత్రాజ్ నవీన్, బర్కాడే రాము, తిరుపతి, గజానన్, సంజయ్, తదితరులు ఉన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం



పార్టీలోకి స్వాగతం పలుకుతున్న మాజీ ఎంపీ

తలమడుగు: ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమని మాజీ ఎంపీ, రాజ్‌గోండ్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూరావు, బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. ఆదివారం మండలంలోని దేవాపూర్ గ్రామంలో బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గత పదేళ్ల కాలంలో పేదలకు ఒక్క రేషన్‌కార్డు ఇవ్వలేదన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణాలు జరుగుతున్నాయని, పూర్తయిన వెంటనే బిల్లులు కూడా చెల్లించడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మాజీ జెడ్పీటీసీలు, గోక గణేష్ రెడ్డి, బాబన్న, ఎస్టీ సెల్ చైర్మన్ ఆనంద్‌రావు, పోతరెడ్డి, రూపేష్ రెడ్డి, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికంతోనే మానసిక ప్రశాంతత

తలమడుగు: ఆధ్యాత్మికంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ ఎంపీ, రాజ్‌గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపురావు, డీసీసీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జీ అడే గజేందర్ అన్నారు. ఆదివారం మండలంలోని కజ్జర్ల గ్రామంలో నిర్వహిస్తున్న శబరిమాత అఖండ జ్యోతి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. శబరిమాత అఖండ జ్యోతిలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.

బాదిగూడలో బడిగా పూజలు



వనమూలికలను తీసుకువస్తున్న ఆదివాసీలు

ఇచ్చోడ: మండలంలోని బాదిగూడలో ఆదివారం బడిగా పూజలు నిర్వహించారు. ఆదివారం జాగే మాతరి పండుగ సందర్భంగా వెదురు కర్రలతో గ్రామ పొలిమేరలలో ఇప్పచెట్టు వద్ద ప్రత్యేక పూజలు చేసి, నైవేద్యాలు సమర్పించారు. అనాదీగా వస్తున్న ఆచారం ప్రకారం.. అటవీ ప్రాంతం నుంచి తీసుకువచ్చిన పలు రకాల వనమూలికల పొగ పెట్టి పీల్చారు. ఇలా చేయడం ద్వారా రోగాలు నయమవుతాయని ఆదివాసీల నమ్మకం. కార్యక్రమంలో గ్రామపటేల్ సిడాం లక్ష్మీకాంత్‌రావు, పెందుర్ బండు, పెందుర్ యాదవ్‌రావు, మెస్రం అమృత్‌రావు, సిడాం రాజేందర్, పెందుర్ అశోక్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి సన్మానం



కవిత దంపతులను సన్మానిస్తున్న హైకోర్టు రిటైర్డ్ జడ్జి

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఉపాధ్యాయురాలు నాంపల్లి కవితను విశ్వకర్మ సంఘం నాయకులు శాలువాతో సన్మానించారు. హైదరాబాద్‌లోని విశ్వకర్మ సంఘ భవనంలో ఉత్తమ ఉపాధ్యాయులు, లెక్చరర్లను సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సత్కరించారు. ఈమె తాంసి మండలంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా విధులు నిర్వర్తిస్తున్నారు. కార్యక్రమంలో హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రకుమార్, సింగారి సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి నాగచారి పాల్గొన్నారు.

ముళ్లపొదల తొలగింపు



జేసీబీతో తొలగిస్తున్న ముళ్లపొదలు

బోథ్: బోథ్ పట్టణంలోని 12వ వార్డులోని ముళ్లపొదలను పాక్స్ డైరెక్టర్ చట్ల ఉమేష్ జేసీబీ సాయంతో ఆదివారం తొలగించారు. వార్డులో విపరీతంగా పెరిగిన ముళ్ల పొదల కారణంగా అడవి పందుల సంచారం పెరిగిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఈ సమస్యను స్థానికులు ఉమేష్ దృష్టికి తీసుకెళ్లగా.. వెంటనే చర్యలు చేపట్టారు.

కార్యాలయంపై పేరు రాశారు



కార్యాలయం పేరు రాయించిన దృశ్యం

సాక్షి ఎఫెక్ట్..

ఉట్నూర్‌రూరల్: ఎంఈవో కార్యాలయానికి పేరు రాయించారు. ఉట్నూర్ పట్టణ కేంద్రంలోని ఎంఈవో కార్యాలయానికి పేరు లేక పోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గత నెల 22న సాక్షిలో ప్రచురితమైన 'కార్యాలయానికి పేరక్కడ?' కథనానికి మండల విద్యాధికారులు స్పందించారు. కార్యాలయ గోడపై 'డివిజనల్, మండల విద్యా వనరుల కేంద్రం' అని పేరు రాయించారు.

రక్తదాన శిబిరం

ఆదిలాబాద్: రాజయోగిని ప్రకాశమణి దాదీజీ 18వ పుణ్య స్మృతి దివాస్ విశ్వబంధుత్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈశ్వరీయ బ్రహ్మకుమారీస్ విశ్వవిద్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రముఖ వైద్యులు డాక్టర్. రమా, అశోక్‌లు ప్రారంభించారు. ముందుగా రాజయోగిని చిత్రపటానికి పూజలు చేశారు. అనంతరం రక్తదానం చేస్తున్న వారిని ప్రోత్సహించి సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు రేవతి బహెనీ, తదితరులు, పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



విరాళం అందిస్తున్న సత్తన్న

ఖానాపూర్: మండలంలోని గోసంపల్లిలో నిర్మించే ముక్తినాథ వైద్యనాథేశ్వర ఆలయానికి గ్రామానికే చెందిన దాతలు ఆదివారం భారీగా విరాళాలను అందజేశారు. ముష్కెరి మహేందర్ రూ.55,116, కాలేరి శ్రీనివాస్ రూ.50,116, తుదిగేని రాజలింగం రూ.51,116, మంగ్లారపు రాజమల్లు రూ.50,116, ఎడ్ల రాజేశ్వర్ రూ.50,116, కొప్పుల సత్తన్న రూ.50,116, అమంద సత్తన్న రూ.50,116 అందించినట్లు ఆలయ కమిటీ, వీడీసీ నాయకులు తెలిపారు.

అన్నాబావు సాఠే ఆశయాలు నెరవేర్చాలి



జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

ఇంద్రవెల్లి: సాహిత్య సామ్రాట్ అన్నాబావు సాఠే ఆశయాలు నెరవేర్చాలని ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖడే ఉత్తం అన్నారు. ఆదివారం మండలంలోని దస్నాపూర్‌లో నిర్వహించిన అన్నాబావు సాఠే జయంతికి హాజరయ్యారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెనుకబడిన బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామపటేల్ పుండలిక్, నాయకులు నిధన్‌పూరే గోవింద్, కాంబ్లే బాల్‌రాజ్, మోతేవార్ సంభాజీ, ఉత్తం పాల్గొన్నారు.